ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM


ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/


గురువారం, జులై 16, 2026

# అబ్బ.. సల్లటి వార్త! తెలంగాణలో రాబోయే 3 రోజుల వెదర్ ఎట్లుంటదంటే..?..



**ఇయ్యాల్టిన్యూస్, హైదరాబాద్, జూన్ 16:** బంగాళాఖాతం వైపు ఉన్న అల్పపీడనం బాగా స్ట్రాంగ్ అయ్యింది. అది 7.6 ఎత్తు వరకు విస్తరించి, ఇప్పుడు వాయువ్య దిశగా ఒడిశా, బెంగాల్ వైపు కదులుతోంది. ఈ ఎఫెక్ట్‌తోనే మన తెలంగాణలో వాతావరణం అంతా 'సెట్టింగ్' మారుతోంది. ఈరోజు పగలు ఎండలు, ఉక్కపోత మస్త్ ఉన్నది. సాయంత్రం వేళల్లో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ చినుకులు పడే ఛాన్స్ ఉంది.

రేపు ఎల్లుండి, అసలైన యాక్షన్ ఇప్పుడు మొదలవుతుంది.. రాష్ట్రమంతా రాత్రి నుంచి మోస్తరు వానలు పడతాయి. కొన్ని చోట్ల అయితే మెరుపులతో కూడిన వానలు పక్కా అంటున్నరు.వాతావరణ శాఖ "ఎల్లో అలర్ట్" ఇచ్చిందంటే.. వానలు పడతాయని, పిడుగులు పడే అవకాశం ఉందని అర్థం. అందుకే బయట తిరిగేటప్పుడు చెట్ల కింద ఉండకండి..ముఖ్యంగా ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు సేఫ్ ప్లేస్‌లో ఉండటం బెస్ట్. అంతే!



పాతబస్తీలో ప్రైవేట్ స్కూల్‌లో మతపరమైన బోధనలు.. ఖురాన్ చదవాలంటూ హోం వర్క్ 2



పూరీ రథయాత్రలో తొక్కిసలాట.. ఒకరు మృతి.. 120 మందికి గాయాలు 2



బంగాళాఖాతంలో పడవలు మునక.. 500 మంది మృతి! 2





కిర్రాక్ ట్విస్ట్.. బస్సులో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' బోర్డు.. నెట్టింట్లో పోరగాళ్ల సంబరాలు! 3

# బోనాల పూనకాలు షురూ..!!

- గోల్కొండ జగదాంబికకు తొలి బోనం..
- ఇగ నెల రోజులు మైకుల మోతలు.. డప్పుల దరువులె
- పోతరాజుల విన్యాసాలు... శివసత్తులు శివాలు
- దద్దరిల్లుతున్న భాగ్యనగరం
- నెల రోజుల పాటు ఇగ గత్తరే..
- ఆగస్టు 2న లష్కర్ జాతర
- **ఇగ..9న మన అంబర్‌పేటల అమ్మోర్లు 'తగ్గేదేలే'**



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:** ఇగ నెల రోజుల వరకు మన భాగ్యనగరం పూనకాలే.. పూనకాలు...మైకుల మోతలు, డప్పుల దరువులు, పోతరాజుల కొరడా దెబ్బల సప్పుడుతో సిటీ అంతా ఆధ్యాత్మిక పూనకాలతో ఊగిపోతోంది. ఆషాఢ మాసం వచ్చేసింది.. మన అమ్మోరి జాతర తెచ్చేసింది.. నిన్నమొన్నటి దాకా సైలెంట్‌గా ఉన్న వీధులన్నీ ఇయ్యాల్టి నుంచి పసుపు, కుంకుమలు, వేపాకుల పచ్చిబోనాల ఘుమఘుమలతో కళకళలాడుతున్నాయి. 'పిల్లా జెల్ల సల్లంగుండాలి తల్లీ' అని మొక్కుకుంటూ నెత్తిన బోనం ఎత్తుకున్న మన ఆడబిడ్డలతో నగర వీధులు అద్భుతంగా ముస్తాబయ్యాయి.

### మహమ్మారి అంతంతో మొదలైన లష్కర్ హిస్టరీ!

ఈ జాతరకు నిన్న మొన్నటి కథ కాదు.. రెండు వందల ఏండ్ల చరిత్ర ఉంది.. 1813ల కలరా మహమ్మారితో జనం అల్లాడి పోతుంటే.. లష్కర్ మిలిటరీ బెటాలియన్‌లో పనిచేసే సూరిటి అప్పయ్య మధ్యప్రదేశ్ ఉజ్జయిని మహంకాళికి మొక్కుకున్నాడు. సిటీని కాపాడితే గుడి కట్టిస్తానన్నాడు. అమ్మవారు కలరాను పారద్రోలడంతో, 1815ల చెక్క విగ్రహంతో మొదలైన లష్కర్ జాతర.. ఇయ్యాల విశ్వవ్యాప్తమైంది! కుతుబ్ షాహీల కాలంలో మంత్రులు అక్కన్న, మాదన్నలు గోల్కొండ జగదాంబికకు తొలి బోనం సమర్పించిన ఆచారం నేటికీ అట్లే సాగుతోంది.

### జాతర హైలైట్స్.. ఇవే భాయ్!


పిల్లలు సల్లంగుండాలని, సంతానం కలగాలని రంగురంగుల కాగితాలతో చేసిన వెదురు ఊయల (తొట్టెలు) అమ్మవారికి సమర్పిస్తారు. అమ్మవారి తమ్ముడైన పోతరాజు ఒంటికి పసుపు పూసి, కొరడ పట్టుకొని డప్పుల దరువుకు స్టెప్పులేస్తే జాతరకే అసలైన కిక్..ఇగ అమ్మవారికి పోసే బెల్లం పానకాన్ని 'సాక' అని, బోనం ప్రసాదాన్ని కుప్పగా పోయడాన్ని 'వడి' అని అంటారు.

### బోనాల క్యాలెండర్.. నోట్ చేస్కోరి!

గోల్కొండ కోట జాతర వచ్చే నెల 13 వరకు ప్రతి గురు, ఆదివారాలు జరుగుతాయి..ఆగస్టు 2 సికింద్రాబాద్ లష్కర్ బోనాలు, 3న రంగం, ఆగస్టు 9న మన అంబర్ పేట అమ్మోర్ల జాతర, పాతబస్తీ లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాల కోలాహలం. ఆగస్టు 13: గోల్కొండలో ఆఖరి పూజలతో సాగనంపడం .. ఇగ ఆలస్యం ఎందుకు భాయ్.. కొత్త బియ్యం, పాలు, బెల్లం కలిపి వండిన పరమాన్నం బోనాన్ని నెత్తినెత్తుకొని.. డప్పుల దరువుకు తీన్మార్ స్టెప్పులేస్తూ అమ్మోరి దర్శనానికి నడవండి.. అమ్మవారి భక్తులందరికీ మీ 'ఆర్ఆర్ఆర్'మీడియా బోనాల పండుగ శుభాకాంక్షలు..



జగదాంబకు సర్కార్ తరపున బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మంత్రులు పొన్నం, కొండా సురేఖ



# లవ్ పేరుతో మోసం..

## పాపపై ఆరుగురు రాక్షసుల ఘోరం!

**ఇయ్యాల్టిన్యూస్, హైదరాబాద్, జూన్ 16:** నమ్మించి నట్టేట ముంచినోడు ఒకడైతే, ఆ పాప అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆరుగురు మృగాళ్లు పీక్కుతిన్నారు. ప్రేమ అన్నోడే పేగులు తెగేలా గాయం చేసిండు.

హైదరాబాద్ సుజాతనగర్ మండలంలో గుండెల్ని పిండేసే దారుణం జరిగింది. ఒక 14 ఏళ్ల చిన్నారిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి, ఆటో డ్రైవర్ రామకృష్ణ అనేటోడు కానిస్టేబుల్ రూమ్‌కి తీసుకపోయి దౌర్జన్యం చేసిండు. అంతటితో ఆగకుండా దోస్తులకు కూడా ఉసిగొలిపిండు. "వీడియోలు బయటపెడతాం" అంటూ ఆటో డ్రైవర్లు, మిగిలిన కిరాతకులు ఆ పసి ప్రాణాన్ని రోజుకో చోట తిప్పుతూ నరకం చూపించిండ్రు. భరించలేక ఆ బిడ్డ తల్లికి మొరపెట్టుకోవడంతో లీల బయటపడింది. పోలీసులు రంగంలోకి దిగి నలుగురు కామాంధులను లోపల వేసి, మిగిలిన ఇద్దరి కోసం వేట సాగిస్తున్నారు. ఆడపిల్లల జీవితాలతో ఆడుకునే ఇలాంటి నరరూప రాక్షసులకు నడిరోడ్డుపైనే నరకం చూపించాలి భయ్యా!



# కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఖతర్నాక్ దొంగ సీన్ సితార్..

## సుభాన్ అలీ అరెస్ట్, మాల్ మొత్తం బరాబర్!

**ఇయ్యాల్టిన్యూస్, అంబర్ పేట, జూన్ 16:** కాచిగూడ ప్లాట్‌ఫారమ్ నంబర్ 2 మీద ల్యాప్‌టాప్ బ్యాగ్ వేసుకుని అనుమానంగా తిరుగుతున్న ఉత్తరప్రదేశ్ దొంగ గాడు సుభాన్ అలీ ఆట కట్టించారు మన పోలీసులు. జులై 12న ప్లాట్‌ఫారమ్ 1 దగ్గర లగేజ్ స్కానింగ్ పాయింట్ కాడ కొట్టేసిన సామాన్ల ముచ్చటను దొంగగాడు ఒప్పుకున్నాడు. మళ్లీ ఇంకో చేతివాటం చూపిద్దామని వచ్చి దొరికిపోయిండు. పోలీసులు దొంగగాడి దగ్గర రూ. 4,37,000 వర్త్ చేసే ఈ మాల్‌ను లాగేసుకున్నారు.. 32 గ్రాముల బంగారం, డెల్ ల్యాప్‌టాప్, రిస్ట్ వాచ్, బేసిక్ మొబైల్ ఫోన్ గుంజుకున్నరు ..రైల్వే ఎస్పీ వై. సాయి శేఖర్ ఐపీఎస్ , డీఎస్ఆర్పీ ఎస్.ఎన్. జావేద్ పర్యవేక్షణలో... ఆర్. ఎల్లప్ప (ఐఆర్పీ) , ఆర్పీఎఫ్ స్టాఫ్, కాచిగూడ జీఆర్పీ స్టాఫ్ అశోక్, విజయ్ కలిసి ఈ దొంగను నైస్‌గా ఇరికించిన్రు. పోలీసుల స్పీడ్‌ను చూసి ఐజీపీ కె. రమేష్ నాయుడు ఐపీఎస్ ఫుల్ ఖుషీ అయి, వీళ్లకు గట్టిగా రివార్డులు కూడా ఇస్తున్నారు బాయ్...



# జర్నలిస్టుల కష్టాలు తీరుస్తామన్న మంత్రి శ్రీధర్ బాబు..

## టీడబ్ల్యూజేఎఫ్‌తో దోస్తీ, డైరీ ముచ్చట సూపర్ హిట్టు !

**ఇయ్యాల్టిన్యూస్, హైదరాబాద్, జూన్ 16:** మన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన ఇంట్లోనే కలిసి, జర్నలిస్టుల లఫడాలన్నీ తీర్చాలని టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ మామిడి సోమయ్య గ్యాంగ్ మర్యాదపూర్వకంగా రిక్వెస్ట్ చేసింది. చేతిలో "టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీ" పెట్టి, "ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న మా ఇబ్బందులను సీఎం సాబ్‌తో మాట్లాడి తొందరగా క్లియర్ చేయి అన్నా" అని విజ్ఞప్తి చేసిన్రు..

దీనికి మన మినిస్టర్ కూడా ఖతర్నాక్ గా రెస్పాండ్ అయ్యి, "డెమోక్రసీలో మీ రోల్ మామూలుది కాదు బాస్, మీ ప్రాబ్లమ్స్ అన్నీ పక్కాగా సాల్వ్ చేస్తాం" అని ఫుల్ భరోసా ఇచ్చిండు..ఈ ముచ్చటల కుంచెం శ్రీనివాస్, వి.రవికుమార్, పర్కాల సమ్మయ్య గౌడ్, చొల్లేటి బ్రహ్మచారి, రవికుమార్‌లు ఉన్నరు.

# రేపు కేబినెట్ భేటీ గరం గరం..

## రేవంతన్న స్కెచ్ మామూలుగా ఉండదంట మరి!

**ఇయ్యాల్టిన్యూస్, హైదరాబాద్, జూన్ 16:** రేపు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేబినెట్ మీటింగ్ గట్టిగనే జరగబోతుంది భాయ్. సీఎస్ సంజయ్ జాజు ఆల్రెడీ ఆర్డర్స్ పాస్ చేసి, పెద్ద పెద్ద ఆఫీసర్లందరినీ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని హుకుం జారీ చేశారు.ఈ మీటింగ్‌లో సీన్ లో..సాగునీటి ప్రాజెక్టులు, కృష్ణా-గోదావరి నదీ జలాల బోర్డుల పంచాయితీ, పొరుగు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసులపై ఫుల్ డిస్కషన్ నడుస్తుంది.ఇగ..మూసీ పునరుజ్జీవనం ఫేజ్-1 పనులపై గట్టిగనే ప్లాన్ గీస్తారు. వర్షాల్లేక, 'ఎల్‌నినో' ఎఫెక్ట్‌తో



ఇబ్బంది పడుతున్న రైతుల కోసం ఏం చేయాలో పక్కా స్కెచ్ వేస్తారు. మొత్తానికి స్టేట్‌లో నడుస్తున్న పొలిటికల్ సీన్‌కి, ఈ అర్జెంట్ కేబినెట్ మీటింగ్‌కి ఏదో పెద్ద లింకే ఉంది. రేపు ఏం తేలుస్తారో చూడాలి మరి!


# ఓటు ముచ్చట పక్కా.. లేట్ చేస్తే ఇగ కుదరదు తిక్క!

**ఇయ్యాల్టిన్యూస్, హైదరాబాద్, జూన్ 16:** మన హైదరాబాద్ జిల్లాలో ఓటర్ లిస్ట్ కరెక్షన్ల పని గట్టిగనే నడుస్తుందని జీహెచ్ఎంసీ బాస్ ఆర్వీ కర్ణన్ సారు గల్లీ మీడియాకి చెప్పిండు. నిన్ననే కలెక్టర్ ప్రియాంక అల తో కలిసి ఆయన ఈ ముచ్చట లీక్ చేసిండు. ఇంటింటికి తిరిగి ఓట్ల వివరాలు గుంజే ఫారాల పంపిణీ ఆల్రెడీ సెంచరీ కొట్టేసింది. సేకరించిన దాంట్లో 26 శాతం కంప్యూటర్లల్ల కూడా ఎక్కించారు.మీ ఫారాలు నింపి ఇయ్యడానికి వచ్చే నెల 3వ తేదీనే లాస్ట్ డేట్ భాయ్. ఆఖరి నిమిషం దాకా ఆగకుండా, ముందే మీ వివరాలు ఇచ్చేసి ఓటు సీటు పక్కా చేసుకోండి. లేదంటే ఇక తర్వాత లత్కోర్ పంచాయితీ అయితది!



# బంజారాహిల్స్ టు నాంపల్లి.. జగన్నాథుడి రథయాత్ర రచ్చో రచ్చ!

**ఇయ్యాల్టిన్యూస్, హైదరాబాద్, జూన్ 16:** బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 జగన్నాథుడి టెంపుల్ లీలలు.. భక్తుల జాతరతో మామూలుగా లేదు.. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మ ముగ్గురినీ ఖతర్నాక్‌గా అలంకరించి రథాలెక్కిస్తే.. పబ్లిక్ దండం పెట్టేందుకు ఎగబడి నిలిచారు. ఇంకో పక్క ఎన్టీఆర్ స్టేడియం దగ్గర స్టార్ట్ అయిన ఇంకో రథయాత్ర.. అశోక్ నగర్, హిమాయత్ నగర్, అబిడ్స్ మీదుగా నాంపల్లి గ్రౌండ్స్ దాకా పోయింది. సిటీ మొత్తం 'జై జగన్నాథ్' అంటూ భక్తుల హడావుడితో కిక్కిరిసిపోయింది బాస్!





# గోవింద్ నగర్‌లో ఓటరు నమోదు రచ్చ.. సురేష్ గౌడ్ అండ్ టీం హంగామా!

**ఇయ్యాల్టిన్యూస్, అంబర్ పేట, జూన్ 16:** గోల్నాక డివిజన్ గోవింద్ నగర్ లో మన బీఆర్ఎస్ లీడర్ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెట్టిన కొత్త ఓటరు నమోదు హెల్ప్ డెస్క్ గట్టిగా సక్సెస్ అయింది.. పబ్లిక్ తోని ఓటు హక్కు ఫామ్స్ నింపే ప్రాసెస్ మస్తు ఖతర్నాక్ గా నడిచింది. ఈ ఓటర్ల పండుగలో జనాలు ఇబ్బంది పడకుండా దగ్గరుండి రచ్చ లేపిన బీఆర్ఎస్ కరడుగట్టిన లీడర్లు ఆర్కే బాబు, ఆర్ రాము, నర్సింగ్ యాదవ్, అర్జున్ ముదిరాజ్, శ్రీరుత్, సాయి రామ్ గౌడ్, జగన్‌లు ఉన్నరు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# రోజంతా హెచ్చుతగ్గులు... ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:** భౌగోళిక ఉద్రిక్తతలు, ముడిచమురు ధరల్లో హెచ్చుతగ్గులు, ఆసియా మార్కెట్ల బలహీన సంకేతాల ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్లు గురువారం ఫ్లాట్‌గా ముగిశాయి. సూచీలు రోజంతా భారీ హెచ్చుతగ్గులు నమోదు చేశాయి.

ఆర్థిక రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్‌పై ప్రభావం చూపింది. సెన్సెక్స్ 1.44 పాయింట్లు పెరిగి 77,186.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 5.75 పాయింట్ల స్వల్ప నష్టంతో 24,072.75 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 77,579.69 వద్ద గరిష్ఠాన్ని, 77,086.42 దగ్గర కనిష్ఠ స్థాయిని తాకింది. నిఫ్టీ 24,186.50 గరిష్ఠం, 24,050 కనిష్ఠాన్ని నమోదు చేసింది. రంగాల వారీగా చూస్తే కన్జ్యూమర్ డ్యూరబుల్స్, కెమికల్స్, మీడియా, ఐటీ, ఆటో సూచీలు లాభాల్లో ముగిశాయి.

మరోవైపు ఫైనాన్షియల్ సర్వీసెస్, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు నష్టాల్లో ముగిశాయి.







## పాతబస్తీలో ప్రైవేట్ స్కూల్‌లో మతపరమైన బోధనలు..

### ఖురాన్ చదవాలంటూ హోం వర్క్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:** హైదరాబాద్ పాతబస్తీలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో మతపరమైన బోధనలు చేయడం వివాదాస్పదంగా మారింది. సైదాబాద్‌లోని సక్సెస్ అనే ప్రైవేట్ స్కూల్‌లో హిందూ విద్యార్థులకు కల్మా, సురా ఫతేహా చదవాలంటూ హోంవర్క్ ఇచ్చినట్టు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్ డైరీలో కల్మా చదవాలని హోం వర్క్ ఇచ్చినట్టు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని నిలదీయగా.. మా స్కూల్‌లో ఇది తప్పనిసరి అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, బీజేపీ నేతలతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన నేపథ్యంలోనే స్కూల్‌ను ముట్టడిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు. దీంతో పోలీసులు అక్కడకు భారీగా చేరుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. స్కూల్‌కు వెళ్లే దారులన్నింటిని మూసివేశారు. ఘటనపై మీడియాతో స్పందించిన స్కూల్ యాజమాన్యం కల్మా చదవాలని హోం వర్క్ ఇచ్చిన టీచర్‌ను ఉద్యోగం నుండి తీసేసినట్టు చెబుతోంది. ఇలా ఎప్పుడూ జరగలేదని ఇదే మొదటిసారి అని చెబుతోంది.

## సోనియా గాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ వ్యూహాత్మక సమావేశం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** సోనియా గాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ వ్యూహాత్మక సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు, అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాలపై చర్చించేందుకు గానూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ గురువారం ఒక కీలక వ్యూహాత్మక సమావేశాన్ని నిర్వహించినట్లు తెలుస్తుంది. సీపీపీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అధ్యక్షతన ఢిల్లీలో ఈ భేటీ జరిగింది. రాబోయే పార్లమెంట్ సెషన్స్‌లో విపక్షాల ఐక్యత, లేవనెత్తాల్సిన ప్రధాన అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ అత్యున్నత స్థాయి వ్యూహాత్మక సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ పక్ష నేత మల్లికార్జున ఖర్గేతో పాటు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.





## కడుపులో విషం, నోట్లో అబద్ధాలు..

### బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూలై 16:** బీఆర్ఎస్ పార్టీని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎప్పుడూ సరిగా ఆదరించడంలేదన కక్షతో అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్ట్‌తో పాటు పలు నీటి ప్రాజెక్ట్‌లను ఆ పార్టీ నాయకులు గాలికి వదిలేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు దుయ్యబట్టారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను మంత్రి సందర్శించారు. ప్రాజెక్ట్ సందర్శన అనంతరం ఏర్పాటైన పాత్రికేయుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పరిస్థితిని చూస్తే కడుపుతరుక్కుపోతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి ఈ ప్రాంతీయులు ఓట్లు వేసి సీట్లు ఇవ్వనందున గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు ఉపయుక్తమైన సీతారామ ప్రాజెక్ట్‌కు అన్యాయం చేశారని ఆరోపించారు. ప్రతిపక్షపాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకొని అబద్ధాలతో కాలంగడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టం గుర్తించని నాటి పెద్దలు ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూస్తూ జ్ఞానం తెచ్చుకోవాలని మంత్రి పొంగులేటి హితవు పలికారు.

## బంగాళాఖాతంలో పడవలు మునక.. 500 మంది మృతి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** మయన్మార్ మైనార్టీలైన రోహింగ్యాలు ప్రయాణిస్తున్న రెండు పడవలు బంగాళాఖాతంలో మునిగిపోయాయి. ఈ ప్రమాదంలో 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని ఐక్యరాజ్యసమితి , అంతర్జాతీయ వసల సంస్థ సంయుక్తంగా ప్రకటించాయి. జూన్ చివరి వారంలో మయన్మార్‌లోని రాఖైన్ రాష్ట్ర తీరం నుండి మెరుగైన ఆశ్రయం కోసం ఈ పడవలు బయలుదేరగా, అందులోని ప్రయాణికులలో అత్యధికులు




రోహింగ్యాలే కాకుండా బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాల నుండి వచ్చిన కొందరు కూడా ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఈ ప్రమాదాల వివరాల్లోకి వెళితే.. సుమారు 250 మంది ప్రయాణికులతో బయలుదేరిన మొదటి పడవ ప్రయాణం ప్రారంభించిన కొద్దిసేపటికే తీరంతో సంబంధాలు కోల్పోయి సముద్రంలో మునిగిపోగా, 280 మందితో వెళ్తున్న రెండవ పడవ జులై 8వ తేదీన అయేయార్వాడీ తీర ప్రాంతంలో మునిగిపోయింది. అంతర్జాతీయ సంస్థల ప్రాథమిక దర్యాప్తు నివేదికల ప్రకారం, ఈ రెండు పడవల్లోని ప్రయాణికులు ఎవరూ బతికే అవకాశం లేదని, అందరూ సముద్రంలో మునిగి మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. మెరుగైన జీవితం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రమాదకరమైన సముద్ర మార్గాల్లో వలస వెళ్తూ, ఇలా తరచూ వందలాది మంది అభాగ్యులు సముద్ర గర్భంలో కలిసిపోతుండటం పట్ల అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశాయి.

## మేం వచ్చాక స్కూళ్లలో హిందూ విద్యార్థులకు బొట్టు తప్పనిసరి చేస్తాం: బండి సంజయ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


సైదాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని హోంవర్క్ ఇచ్చారన్న వివాదం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని ఆదేశించడం దుర్మార్గమని విమర్శించారు. సక్సెస్ ప్రైవేట్ స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. సెక్యులర్ సంఘాలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.




## ఇండియాతో సంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయి..

### అనేక రంగాల్లో భారత్ అగ్రగామి: అమెరికా రాయబారి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** భారత్‌తో అమెరికా సంబంధాలు అత్యంత బలంగా ఉన్నాయని, ప్రపంచంలోని అనేక కీలక రంగాల్లో భారత్ అగ్రగామిగా ఎదిగిందని అమెరికా సీనియర్ దౌత్యవేత్త డాన్ నెగ్రియా పేర్కొన్నారు. అమెరికాలో భారత్ భారీగా పెట్టుబడులు పెట్టడమే కాకుండా, ఇరు దేశాల మధ్య దాదాపు అన్ని రంగాల్లోనూ సన్నిహిత సహకారం కొనసాగుతోందని ఆయన చెప్పారు. భారత్ అమెరికాకు అత్యంత ముఖ్యమైన భాగస్వామి అని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలిలో అమెరికా ప్రతినిధి, సర్వసభ్య సమావేశాలకు అమెరికా ప్రత్యామ్నాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న రాయబారి డాన్ నెగ్రియా, న్యూయార్క్ ఫారిన్ ప్రెస్ సెంటర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికాపై ఉన్నత స్థాయి సదస్సు ఫలితాలు' అంశంపై మాట్లాడిన ఆయన, భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని తెలిపారు.





## హోం వర్క్‌గా కల్మా రాయిస్తే

### క్లాస్ రూమ్‌లో ఇంకేమి బోధిస్తున్నారో: జనసేన

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:

హైదరాబాద్ సైదాబాద్ సక్సెస్ స్కూల్?లో హిందూ విద్యార్థికి కల్మా చదవాలంటూ హోంవర్క్‌గా ఇచ్చిన వ్యవహారంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. సక్సెస్ స్కూల్ లో విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక మతానికి సంబంధించిన అంశాన్ని హోంవర్క్ గా ఇవ్వడం తీవ్ర ఆపక్షేపణీయం అని, విద్యార్థుల స్కూల్ డైరీలో బహిరంగంగా మతపరమైన అంశాన్ని హోంవర్క్‌గా రాస్తే, తరగతి గదిలో ఇంకేమి బోధిస్తున్నారో? అని అనుమానం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

## పూరీ రథయాత్రలో తొక్కిసలాట..

### ఒకరు మృతి.. 120 మందికి గాయాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** ఒడిశాలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం పూరీలో జరుగుతున్న జగన్నాథుడి రథయాత్రలో గురువారం ఘోర విషాదం చోటుచేసుకుంది. జగన్నాథ రథయాత్ర చూసేందుకు భారీగా తరలివచ్చిన జనసమూహాన్ని నియంత్రించే క్రమంలో ఒక్కసారిగా తొక్కిసలాట లాంటి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ దుర్ఘటనలో ఒక భక్తుడు ప్రాణాలు కోల్పోగా, సుమారు 100 నుండి 120 మంది వరకు తీవ్రంగా గాయపడ్డట్టు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే ఆలయ కమిటీ, పోలీసు ఉన్నతాధికారులు అదనపు బలగాలతో రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా గత ఏడాది రథయాత్రలోనూ తొక్కిసలాట జరగగా.. 3 ముగ్గురు మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. ఈ ఏడాది కూడా అదే తరహా ప్రమాదం పునరావృతం కావడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.






## అమెరికా వద్దు, చైనానే ముద్దు అంటున్న ప్రపంచ దేశాలు..

### ప్యూ రీసెర్చ్ సర్వేలో ఆసక్తికర విషయాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** భూతల స్వర్గంగా పిలువడే అమెరికాను ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. స్వేచ్ఛా, స్వాతంత్రాలకు పెట్టింది పేరైనా అమెరికాను సందర్శించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. లేటెస్ట్ టెక్నాలజీ, స్వేచ్ఛాయుతమైన జీవనం వంటి పలు కీలక అంశాల్లో ముందుండే యూఎస్‌ని మెజార్టీ ప్రజలు ఇష్టపడుతుంటారు. కానీ, నేడు పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. అమెరికా కంటే చైనానే ఎక్కువ మంది ఇష్టపడున్నారని ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో తేలడం ఆశ్చర్యానికి గురి చేసింది. అంతేకాదు ప్రపంచంలో సూపర్ పోలీస్‌గా వెలుగొందుతూ పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కే ఎక్కువ ప్రజాధరణ లభించడం మరో విశేషం.

## ప్రభుత్వ నిర్లక్ష్యం రాష్ట్రానికి, రైతులకు శాపంగా మారింది: హరీశ్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:** ప్రభుత్వ నిర్లక్ష్యం రాష్ట్రానికి, రైతులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బొగ్గు కొరత, నిర్వహణ లోపాల వల్ల విద్యుత్ ఉత్పత్తి జరగటం లేదు. 7,100 మెగావాట్ల సామర్థ్యం ఉన్నా, కనీసం 3,100 మెగావాట్లు కూడా ఉత్పత్తి చేయలేకపోతున్నాయని. దీనివల్ల రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధిస్తున్నారు. మంత్రుల దృష్టి కమీషన్లపైనే తప్ప నీరు, కరెంట్‌పై లేదని ఆయన చెప్పారు.




## 'ట్రంప్‌ను చంపేస్తాం'..

### శవపేటికలో అమెరికా అధ్యక్షుడు..ఇరాన్ ప్రచారం..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా భారీ వైమానిక దాడులకు పాల్పడుతోంది. దీనికి ప్రతిగా ఇరాన్ మిడిల్ ఈస్ట్‌లోని యూఎస్ సైనిక స్థావరాలపై దాడులు చేస్తోంది. ఇదిలా ఉంటే, ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఒక బిల్ బోర్డుపై ప్రకటన ప్రపంచాన్ని ఆకర్షించింది. ఇందులో ట్రంప్‌ను చంపేస్తామని చెబుతూ, ఆయన ఒక శవపేటికలో ఉన్నట్లు ఫోటోను ప్రదర్శించారు. ఇంగ్లీష్, పర్షియన్ భాషల్లో "ట్రంప్‌ను చంపేస్తాం" అని దానిపై రాశారు. ట్రంప్ జుట్టు




చిందరవందరగా ఉండగా, కళ్లు, నోరు మూసుకుని శవపేటికలో పడి ఉన్నట్లుగా ఇరాన్ చూపించింది. ఈ బిల్‌బోర్డుకు సమీపంలో ఇరాన్ మాజీ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి సంబంధించిన బొమ్మను ఏర్పాటు చేశారు. సాధారణంగా ఇరాన్‌లో ఇలా రాజకీయ సందేశాలు ప్రజలకు చేరవేసేందుకు బిల్‌బోర్డులు ఏర్పాటు చేస్తారు. ఇప్పుడు ఆ దేశ రాజధాని టెహ్రాన్‌తో పాటు ప్రతీ నగరంలో అమెరికా, ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నినాదాలు, ఫోటోలను ప్రదర్శిస్తున్నారు.



## అవినీతికి పాల్పడితే రెండో ఛాన్స్ ఉండదు

### - తమిళనాడు సీఎం విజయ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ అవినీతిపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరిక చేశారు. తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి ఎలాంటి రెండో అవకాశం ఉండదని గురువారం ఓ ప్రకటనలో స్పష్టంచేశారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ అవినీతిపై జీరో టోలరెన్స్ విధానాన్ని మరోసారి ప్రకటించారు. ఇటీవల అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న తన పార్టీ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా సంయుక్త కార్యదర్శి వీరసామిని విజయ్ పార్టీ నుంచి బహిష్కరించడం సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన వీడియో వైరల్ కావడంతో.. రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు అన్ని పదవుల నుంచి ఆయనను తొలగించారు. అనంతరం పోలీసులు కూడా ఆయనను అరెస్ట్ చేశారు. అయితే వీరసామి మాత్రం ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని ఆరోపిస్తున్నాడు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

## గుండెలు పిండేసే ఘోరం.. 8 నెలల పసిపాపపై బ్లేడ్‌తో గాట్లు.. పొదల్లో పారేసిన బడివెగాళ్లు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** అసలు వీళ్లు మనుషులేనా భాయ్.. ఏ పాపం తెలియని ఎనిమిది నెలల పసికందుపై బ్లేడ్‌తో విచక్షణారహితంగా కోసి, రక్తపు మడుగులో పొదల్లో పారేసిన దారుణ ఘటన బీర్కూర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ ఘోరం చూసి స్థానికుల కండ్లు చెమర్చుతున్నాయి.అసలేం జరిగిందంటే..సతీష్ అనే వ్యక్తికి శైలజ, సంధ్య అనే అక్కాచెల్లెళ్లతో పెళ్లయింది. చిన్న భార్య సంధ్య ఐదు నెలల క్రితం మొగుడితో గొడవపడి పుట్టింటికి వెళ్ళిపోతే, ఆమె 3 నెలల పాప 'వర్ష'ను సతీష్ తన దగ్గరేఉంచుకున్నాడు. ఇప్పుడు 8 నెలల వయసున్న ఆ పాప అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది. అందరూ వెతుకుతుంటే.. తండ్రి సతీష్‌గాడే పొదల్లో పాప దొరికిందని ఎత్తుకొచ్చాడు. తీరా చూస్తే.. ఆ చిన్నారి ఒంటి నిండా బ్లేడ్ గాట్లు, కారుతున్న రక్తం చూసి జనాలు తట్టుకోలేకపోయారు. అపస్మారక స్థితిలో ఉన్న పాపను నిజామాబాద్ హాస్పిటల్‌కు తరలించి ఎమర్జెన్సీ ట్రీట్మెంట్ ఇస్తున్నారు. కుటుంబ గొడవల వల్ల కన్న తండ్రే ఈ దారుణం చేశాడా.. లేక ఇంకెవరైనా చేశారా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆ పసిపాపను ఈ నరకానికి గురిచేసిన దుర్మార్గులను



నడిరోడ్డుపై కఠినంగా శిక్షించాలని జనాలు కోరుకుంటున్నారు.






## హాట్ పరువాలతో పోరగాళ్లను ఫిదా చేస్తూ శోభితా రాణా

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16:** అందాల నటి శోభిత రాణా మోడలింగ్ రంగంలో తన కెరీర్‌ను ప్రారంభించిన ఆమె పలు సినిమాల్లో పాత్రలో నటించి మంచి గుర్తింపు సంపాదించింది. తెలుగులో ఎంట్రీ ఇచ్చిన శోభిత రాణాకు ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది.సినిమాల కంటే సోషల్ మీడియా ద్వారానే అభిమానులతో ఎక్కువగా టచ్‌లో ఉండే శోభిత రాణా, ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత విశేషాలతో పాటు స్టైలిష్ ఫోటోలను కూడా పంచుకుంటూ ఉంటుంది. ఆమె పోస్ట్ చేసే చిత్రాలు తరచూ వైరల్ అవుతుంటాయి.

## 'బ్లాస్ట్'తో భారీ హిట్ కొట్టిన భామ.. ప్రీతీ ముకుందన్ లేటెస్ట్ ఫొటోలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16:** ఇటీవలే బ్లాస్ట్ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ లతో అదరగొట్టి భారీ విజయం సాధించింది ప్రీతీ ముకుందన్. తాజాగా లాంగ్ ఫ్రాక్ లో క్యూట్ ఫోటోలను షేర్ చేసింది ప్రీతి.





## యవ్వన అందంతో కట్టి పడేస్తూ.. యుక్తి తరేజా.

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16:** కె ర్యాంప్, రంగబలి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన యుక్తి తరేజా తాజాగా ఇలా సెక్సీగా డ్రెస్ లో తన అందాలతో అందర్నీ కట్టిపడేస్తుంది..

## 'ఫౌజీ'రిలీజ్ డేట్ వచ్చేసింది..

### షర్ట్ లేకుండా ప్రభాస్ పోస్టర్ అదిరిందిగా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16:** ఇటీవల సంక్రాంతికి రాజాసాబ్ సినిమాతో వచ్చి నిరాశపరిచిన ప్రభాస్ త్వరలో ఫౌజీ సినిమాతో రాబోతున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రేమ, యుద్ధం కాన్సెప్ట్ తో పీరియాడిక్ సినిమాగా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతుంది ఫౌజీ. ఈ సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ లేకపోయినా అంచనాలు మాత్రం భారీగా ఉన్నాయి. ఈ




సినిమాలో ప్రభాస్ ఆర్మీ వ్యక్తిగా కనిపించబోతున్నాడని తెలుస్తుంది. ఆగస్టులో ఈ సినిమా రిలీజ్ చేస్తామన్నారు కానీ షూటింగ్ పూర్తవకపోవడంతో ఫౌజీ వాయిదాపడింది.

తాజాగా ఫౌజీ సినిమా నుంచి అజ్ఞాతపర్వం అంటూ ఆసక్తికర అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేసి రిలీజ్ డేట్ ప్రకటించారు. ఫౌజీ సినిమా డిసెంబర్ 3న రిలీజ్ చేయబోతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఇక రిలీజ్ డేట్ పోస్టర్ లో ప్రభాస్ షర్ట్ లేకుండా రక్తపాతం సృష్టించి ఒళ్ళంతా రక్తంతో అలిసి కూర్చున్నట్టు కనిపిస్తుంది. దీంతో ఈ మాస్ పోస్టర్ వైరల్‌గా మారింది. ఈ పోస్టర్ పై ఉన్న ఓ స్టాంప్ కూడా ఆసక్తికరంగా మారింది.

## ఎద అందాలతో ... సైతం కిక్కెక్కిస్తోన్న ప్రగ్యా నయన్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16:** నటి ప్రగ్యా నయన్ 2018లో విడుదలైన కన్నడ సినిమా అయిన ఎస్కేప్ ద్వారా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ అమ్మడు అద్భుతమైన యాక్టింగ్‌కు తెలుగులో కూడా అవకాశాలు కొట్టేసింది. సురాపానం, సమరం, ఇన్‌సెక్యూర్ వంటి చిత్రాలలో నెటిజన్ల మనసులో చెరగని ముద్ర వేసుకుంది. ఈ బ్యూటీ తాజాగా సోషల్ మీడియాలో తన హాట్ అందాలను ఆరబోస్తూ నెటిజన్లను కుదురుగా ఉండనివ్వడం లేదు.





## కొత్త కారు కొన్న నటి హేమ..


### వామ్మో ఈ కారు ధర ఎన్ని కోట్లు అంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16:** క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి కొన్ని వందల సినిమాలతో మెప్పించింది హేమ. ఎప్పుడూ సినిమాలతో బిజీగా ఉండే హేమ ఇటీవల ఓ డ్రగ్స్ కేసులో పేరు రావడం, తర్వాత క్లీన్ చిట్ తెచ్చుకోవడం, ఇంటర్వ్యూలలో సంచలన కామెంట్స్ చేయడం, తన తల్లి మరణించడం.. ఇలా వరుసగా పలు సంఘటనలతో వార్తల్లో నిలుస్తూ వస్తుంది. తాజాగా మరోసారి హేమ ఓ ఖరీదైన కారు కొని వార్తలో నిలిచింది.హేమ తాజాగా ఓ కొత్త కారుని కొనుక్కొని హైదరాబాద్ లోని తాడ్బండ్ హనుమాన్ ఆలయం వద్ద పూజలు చేయించిన వీడియోని తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ వీడియోలో హేమ తన ఫ్యామిలీతో పాటు పూజలు నిర్వహించింది. అయితే హేమ కొన్న కారు ఖరీదు చూసి అంతా ఆశ్చర్యపోతున్నారు. హేమ ఖరీదైన కార్స్ బ్రాండ్ మెర్సిడెజ్ బెంజ్ లో GLS 450 అనే మోడల్ 7 సీటర్ లగ్జరీ SUV కార్ ని కొనుగోలు చేసింది. ప్రస్తుతం మార్కెట్ ప్రకారం ఈ కారు విలువ దాదాపు ఒక కోటి 32 లక్షల రూపాయలు. దీంతో కోటి రూపాయలకు పైగా పెట్టి ఖరీదైన కార్ కొనుక్కుందా హేమ అని ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం హేమ సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. మంచి పాత్రలు వస్తే చేస్తానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.

## మనుషుల పగకు బలైన మూగజీవాలు..

### గర్భంతో ఉన్న గేదెల కాళ్లు నరికేసిన క్రూరులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16:** మనుషుల మధ్య పగలు, ప్రతీకారాలు ఉంటే ఒకరినొకరు చూసుకోవాలి కానీ, ఏ తప్పు ఎరుగని మూగజీవాలపై ఇంత క్రూరత్వమా భాయ్.. కంటికి రెప్పలా సాదుకుంటున్న పాడి పశువులను నడిరాత్రి నరికి చంపిన అమానుష ఘటన ఏపీ తూర్పుగోదావరి జిల్లా సూరాపురంలో జరిగింది. ఈ దారుణం చూసి ఊరోళ్లంతా కంటతడి పెడుతున్నారు.అసలేం జరిగిందంటే..ఉడతల అమ్మిరాజు అనే పాడి రైతు తన జీవనాధారం కోసం గేదెలను పెంచుకుంటున్నాడు. రోజట్లాగే మంగళవారం రాత్రి పశువులను పాకలో కట్టేసి ఇంటికి పోయిండు. ఇదే అదునుగా చూసిన కొందరు గుర్తుతెలియని దుండగులు.. అర్ధరాత్రి పాకలోకి దూరి, గర్భంతో ఉన్న రెండు గేదెల కాళ్లను



పదునైన ఆయుధాలతో కిరాతకంగా నరికేసిండ్రు. పొద్దున వచ్చి చూసేసరికి ఆ మూగజీవాలు రక్తపు మడుగులో కొట్టుకుంటూ కనిపించాయి. తీవ్ర రక్తస్రావంతో ఒక సూడి గేదె అక్కడికక్కడే చనిపోగా.. ఇంకోటి కాళ్లు తెగి ప్రాణాలకోసం కొట్టుమిట్టాడుతోంది. "మాపై కోపం ఉంటే మమ్మల్ని కొట్టాలి కానీ, ఈ మూగజీవాలు ఏం పాపం చేసినయిరా నాయనా" అని ఆ రైతు ఏడుస్తుంటే జనాలు తట్టుకోలేకపోయిండ్రు. గాయపడిన గేదెను హాస్పిటల్‌కు తరలించి, పోలీసులు ఆ కసాయిల కోసం వేట మొదలుపెట్టారు. ఇలాంటి క్రూరులను అస్సలు వదిలిపెట్టొద్దని పశుపోషకులు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యూవ్స్ కోసం డ్రైనేజీల స్నానం.. బ్రెడ్ ముంచుకుని తిన్న పునీత్ గాడు.. అరెరే ఏం గబ్బు రా భాయ్ ఇది!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:**

అరెరే.. పైసల కోసం, వ్యూస్ కోసం మరీ ఇంత దిగజారుతారా భాయ్.. దేనికైనా ఒక లిమిట్ ఉంటుంది కానీ, ఈ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల పిచ్చికి మాత్రం అస్సలు హద్దే లేకుండా పోయింది. ఈ మధ్యే మన ఢిల్లీ పోరడు, సోషల్ మీడియా స్టార్ 'పునీత్ సూపర్‌స్టార్' చేసిన ఒక గబ్బు పని చూసి నెటిజన్లు ఉమ్మేస్తున్నారు. ఎవరైనా మంచి నీళ్లతో స్నానం చేస్తారు కదా.. కానీ మన పునీత్ గాడు మాత్రం ఏకంగా డ్రైనేజీ లో దూకి స్నానం చేసిండు. అక్కడితో ఆగితే పొయ్యేది.. ఆ మురికి నీళ్లలోనే కూర్చొని, ఒక బ్రెడ్ ముక్కను ఆ డ్రైనేజీ నీళ్లలో ముంచుకుని తింటూ కెమెరాకు చూపెట్టిండు!

ఈ ఖతర్నాక్ వికృత చేష్టల వీడియో నెట్టింట్లో ఫుల్ వైరల్ అయిన జనాలు అడ్డంగా తిడుతున్నారు. "అరేయ్ పైసల కోసం ఇంత గలీజ్ పనులు చేయాలా? అంత పైసలు కావాలంటే అడుక్కోవచ్చు కదా, ఇట్లా డ్రైనేజీ నీళ్లలో ముంచుకుని తింటాడు ఏందిరా నాయనా..

అసలు నువ్వు మనిషివేనా?" అంటూ పబ్లిక్ ఫుల్ ఫైర్ అవుతున్నారు.



పొట్టకూటి కోసం కాదన్నా.. కేవలం లైక్స్, వ్యూస్ కోసమే ఈ పునీత్ గాడు ఇట్లాంటి చిల్లర పనులు చేయడం ఇదే మొదటిసారి కాదట..

## కిర్రాక్ ట్విస్ట్.. బస్సులో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' బోర్డు.. నెట్టింట్లో పోరగాళ్ల సంబరాలు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:** కాలం గిర్రున తిరిగింది భాయ్.. ఎప్పుడైతే లేడీస్‌కి ఫ్రీ బస్సు ప్రయాణం పెట్టిండ్రో, అప్పటినుంచి మన నెటిజన్లు రకరకాల క్రియేటివిటీతో




రెచ్చిపోతున్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలో అట్లాంటిదే ఒక ఖతర్నాక్ ఫొటో తెగ వైరల్ అవుతోంది.సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో 'స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం'అని రాసి ఉంటది కదా.. కానీ సూర్యాపేట రూట్ బస్సులో ఎవడో కిలేడి గాడు రాత్రికి రాత్రే సీన్ రివర్స్ చేసిండు. ఆ బోర్డును కాస్తా 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం'అని మార్చేసిండు..ఇక ఈ ఫొటో బయటపడటమే ఆలస్యం.. మన మగాళ్లంతా "ఇన్నాళ్లకు గదా మాకు తగిన గౌరవం దక్కింది" అని జబ్బలు చరుచుకుంటున్నారు. "ఫ్రీ జర్నీ లేకపోయినా పర్లేదు భాయ్, కనీసం ఈ బోర్డు చూసైనా సీట్ ఇస్తారేమో" అని మురిసిపోతున్నారు. అయితే కొంతమంది మాత్రం.. ఇది ఒరిజినల్ కాదు, ఎవడో ఏఐతో ఎడిటింగ్ చేసి మనోళ్లకు సినిమా చూపిస్తుండ్రు అని చెప్తున్నారు. ఏది ఏమైనా, ఈ ఫొటో మాత్రం ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది!

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396